నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023 | KAMAREDDY | పేజీలు : 12 PAGES




బీర్కూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి

## కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోకండి

- రాజకీయాలు హుందాగా ఉండాలె
- వలస వచ్చిన నేతలను ఓడించాలె
- ఇంటింటికీ సంక్షేమ ఫలాలు చేర్చాం
- మరోసారి ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

-వివరాలు 9 లో..

## తండాలను జీపీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే



ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న జాజాల సురేందర్

- జరిగిన అభివృద్ధి మీ కండ్ల ముందే ఉన్నది
- గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చి ఆదుకున్నాం
- తండాల రూపురేఖలను మార్చేశాం..
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- సదాశివనగర్ మండలంలో విస్తృతంగా ప్రచారం

-వివరాలు 4 లో..



జోగినపల్లి శ్రీధర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన భిక్కనూర్ గ్రామస్తులు



బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ, మహిళామోర్చా అధ్యక్షురాలు విజయలక్ష్మి

## కామారెడ్డిలో కారు జోరు

**కామారెడ్డిలో** 'కారు' జోరుగాదూసుకెళ్తున్నది. బీఆర్ఎస్ పార్టీకి మద్దతు వెల్లువెత్తుతున్నది. సీఎం కేసీఆర్ స్వయంగా ఇక్కడ నుంచి పోటీ చేస్తుండడంతో ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారు. తాజాగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు వందలాది మంది బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి నాయకులు గులాబీకండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

12

– కామారెడ్డి, నవంబర్ 23

# కాంగ్రెస్‌ను నమ్మితే చిప్ప చేతికే..




- 24 గంటల కరెంట్‌వేస్ట్ అన్న హస్తం నేతలు
- మూడు గంటలు చాలంటున్న కాంగ్రెస్
- కరెంట్ కోతలు తప్పవని బహిరంగంగానే చెబుతున్న వైనం
- 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని ఉచిత సలహా
- ధరణి ఎత్తేసి దళారుల రాజ్యం తెస్తామంటూ ప్రకటనలు
- హస్తం నేతలపై మండిపడుతున్న రైతాంగం
- ఓటుతో బుద్ధి చెబుతామంటున్న అన్నదాతలు

లోపలి పేజీల్లో

**యాభై ఏండ్ల కాంగ్రెస్** పాలనలో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. అందరికీ అన్నం పెట్టే రైతును హస్తం పార్టీ ఆగం జేసింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిన ఘనత, చేతికొచ్చిన పంటలను ఎండబెట్టిన చరిత్ర హస్తం పార్టీదే. అరకొర విద్యుత్.. అది కూడా తెల్లందాకా ఇచ్చి, వేలాది రైతుల బతుకులను తెల్లారిపోయేలా చేసిన పాపం కాంగ్రెస్‌దే. తెలంగాణలో కటిక చీకట్లను నింపి రైతులను వలసల బాట పట్టించింది. కానీ, పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో కేసీఆర్ అధికారం చేపట్టాక వ్యవసాయం మళ్లీ చిగురించింది. కాంగ్రెస్ హయాంలో పడావుగా మారిన లక్షలాది ఎకరాల భూమి కేసీఆర్ పాలనతో మళ్లీ పచ్చబడింది. దండిగా నీళ్లు, నిరంతర విద్యుత్ కారణంగా తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా మారింది. అయితే, రైతులు దర్జాగా బతుకుతుండడం సహించలేని కాంగ్రెస్ పార్టీ.. మళ్లీ కుట్రలకు తెర లేపింది. 24 గంటల కరెంట్ వృథా అని, మూడు గంటలు చాలని, ఉన్న మోటర్లు ఊడబీకి, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అన్నదాతలను ఆగం చేస్తున్నది. రైతు భూములకు రక్షణ కల్పిస్తున్న ధరణిని ఎత్తేస్తామని చెబుతున్నది. తాము దర్జాగా బతుకుతుండడాన్ని కాంగ్రెస్ నేతలు ఓర్చుకోలేక పోతున్నారని, ఓటుతో బుద్ధి చెబుతామని రైతులు స్పష్టం చేస్తున్నారు.